# కూకట్పల్లి డిగ్రీ కళాశాల ఆవరణలో నూతన భవనం ప్రారంభోత్సవం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్




ఏ ఎం న్యూస్, కూకట్పల్లి : కూకట్పల్లిలో డిగ్రీ కళాశాల ప్రాంగణంలో డిగ్రీ విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ఒక్కటే మనుషుల జీవితాలను మార్చగలదని అందుకు విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. కళాశాల అదనపు గదుల కోసం మరో కళాశాల కోసం అవసరమైన స్థలాన్ని నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు .అనంతరం విద్యార్థులకు లాప్ ట్యాప్ లు అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పెళ్లి వేడుకలకు కేటీఆర్‌ని

## ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణారావు..

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోదరుడు మాధవరం రాజేశ్వరరావు ద్వితీయ కుమారుడు వినయ్, శృతి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కె.టి.ఆర్‌ని ఆయన నివాసంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి వివేకానంద నగర్‌లో ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పథకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ నేత మైనేని చంద్రకాంతరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



వివేకానంద నగర్ లో ఎన్ ఎస్ యు ఐ యాభై ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనరల్ సెక్రెటరీ వంశీ ముదిరాజ్ ఆహ్వానం మేరకు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల బాగ్ అమీర్ లో జెండాను వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అల్లం మహేష్, కావేటి నాగార్జున, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాప్రా నూతన ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ

ఏ ఎం న్యూస్ ఓయూ:



కాప్రా నూతన ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తుర్కపల్లి మండలానికి చెందిన విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆదిమూలం శ్రీనివాస్ ని తుర్కపల్లి మండలం నుండి ఘనంగా సత్కరించారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆదిమూలం శ్రీనివాస్ ప్రస్తుతం సాక్షి రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తూ, కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుర్కపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున మీడియా ప్రతినిధులు, పలువురు నాయకులు, ఆత్మీయులు హాజరై, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆదిమూలం శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# మహనీయులు జయంతి కార్యక్రమంలను విజయవంతం చేయండి : బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్



ఏ ఎం న్యూస్ ఓయూ : ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11,14 న జరిగే మహనీయులు జయంతి (పూలే, అంబేద్కర్) కార్యక్రమంను సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐక్య విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానాన్ని కొనసాగించాలి అన్ని,మహనీయులు జయంతి కార్యక్రమం ను అన్ని రకాల విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు నామ సైదులు, దీజ విద్యార్థి సంఘము రాష్ట్ర కన్వీనర్ లింగయ్య యాదవ్, TDSF రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్,జీమా రాష్ట్ర అధ్యక్షులు చీరాల వంశీ,ఓయూ విద్యార్థి నాయకులు FC విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ 2 సమస్యలను కలెక్టర్‌కి వివరిస్తా : ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు

ఏ ఎం న్యూస్, పటాన్చెరు : సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచ్ఎంసి లో కలిసిన తెల్లాపూర్ పరిధిలోని కెసిఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్ ఫేస్ 2 లో ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు బ్లాక్‌ల లబ్ధిదారులతో 59 బ్లాక్ వద్ద గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. కాలానికి సంబంధించిన సమస్యలను ఒక్కొక్కరు వివరించారు చలపతిరావుకి. ఈ సందర్భంగా చలపతిరావు సమావేశానికి వచ్చిన లబ్ధిదారులతో మాట్లాడుతూ మీరు చెప్పిన ముఖ్య సమస్య అంబులెన్స్ రేపటినుండి అంబులెన్స్ కచ్చితంగా ఉంటుంది అని అప్పటికప్పుడే అంబులెన్స్ కి సంబంధించిన సిబ్బందితో మాట్లాడారు. ఫేస్ టు లో యాక్షన్ లో పెట్టే షాప్ ల గురించి లబ్ధిదారులు ప్రస్తుతానికి అటువంటి ఆలోచన వద్దు అని అన్నారు. దానికి సమాధానంగా చలపతిరావు లబ్ధిదారులతో మాట్లాడుతూ మీరు చెప్పిన షాప్ నా సమస్య కలెక్టర్ కి వివరిస్తానని అన్నారు. మీరందరూ కలిసి షాపుల గురించిన సమస్య ను వినతి పత్రం గా తయారుచేసి కలెక్టర్ కి సమర్పించాలని కోరారు. ఫేస్ టు లో లబ్ధిదారులు వారి ఎదురు నివాసాల ఇతర లబ్ధిదారులతో గొడవ పడినట్టు మీకు సమాచారం వస్తే మాకు తెలపాలని మేము వెంటనే వారి వీరికి డబల్ బెడ్ రూమ్ రద్దు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం మేము నడుచుకుంటామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం మీకు చేరవేస్తామని, మీరు చెప్పిన మీ స్థానిక సమస్యలను ప్రభుత్వ అధికారులకు మేము వివరిస్తామని అన్నారు. అందరూ కలిసికట్టుగా ఐక్యతతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ షాపుల వేలం పాట ఆపాలని, మీ ద్వారా కలెక్టర్ మేడమ్ కి ఈ



విషయం తెలపాలని చలపతిరావుని కోరారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చలపతిరావు వెంట ఆఫీసర్ రాహుల్ ఉన్నారు.

## లూస్సో మీలానో షూ మార్ట్‌ను ఘనంగా ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గురువారం లూస్సో మీలానో షూ మార్ట్ నూతన షాప్ ను ఘనంగా ప్రారంభించారు. షాప్ యజమానులు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌ని శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలని షాప్ యజమానులకు ఎమ్మెల్యే సూచిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు..

## మైలవరం ప్రజలు చూపించిన ప్రేమ నాకు బాధ్యతను పెంచింది : డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

ఎ ఎం న్యూస్, విజయవాడ :



మైలవరం ప్రజల ప్రేమ మహిళల ఆప్యాయత నాకు బాధ్యతను పెంచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. వివరాల్లోకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం పట్టణంలో గురువారం ప్రజల మధ్యకు వెళ్లి మహిళలతో కలిశారు. వారు ఆత్మీయంగా కలిసిన సందర్భం నా ఎంతో హృదయాన్ని తాకింది. మహిళలు చూపించిన ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం నాకు మరింత బాధ్యతను గుర్తు చేసింది. వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారం కోసం కృషి చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను అని అన్నారు.

## గాంధీభవన్‌లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో జి.సంజయ్ గౌడ్..

ఎ ఎం న్యూస్, ఖైరతాబాద్ :



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం నాంపల్లిలో ఉన్న గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు జూబ్లీ హిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ (యూసఫ్‌గూడ డివిజన్) జి.సంజయ్‌గౌడ్. ఈ సంద ర్భంగా ప్రజల స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఉండాలని సంజయ్ గౌడ్‌కి విలువైన సూచనలు ఇచ్చారు మహేష్ కుమార్ గౌడ్.

## జనరల్ సెక్రెటరీ పదవి ఇచ్చినందుకు ఆదం సంతోష్ అభినందనలు...



ఏ ఎం న్యూస్, ఓయూ: డిసిసి జనరల్ సెక్రెటరీ పదవి ఇచ్చినందుకు ఆదం సంతోష్ అన్న ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన గండికోట కుమార్..

### ఫేస్ 1లో జరిగిన సమావేశంలో

## పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు..

ఎ ఎం న్యూస్, పటాన్చెరు :



దుకాణాల వేలం పాటలో బయట వ్యక్తులకు అవకాశం ఇవ్వవద్దని ఎవరైతే డబల్ బెడ్ రూమ్ ఫేస్ 1లోని 19 బ్లాక్‌ల బ్ధిదారుల కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచ్ఎంసిలో కలిసిన తెల్లాపూర్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఫేస్ 1లోని లబ్ధిదారులు గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావుకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ రాహుల్ చలపతిరావు వెంట ఉన్నారు. 19 బ్లాక్‌లో ఉన్న ముఖ్య సమస్యలను చలపతిరావు గారికి వివరించారు లబ్ధిదారులు. చలపతిరావు ఈ సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ కలెక్టర్ చెప్పిన విషయం మీకు చేరవేస్తున్నానని, మీకు ఏ సమస్య ఉన్న వినతిపత్రంగా తయారుచేసి కలెక్టర్ కి ఇవ్వాలని లబ్ధిదారులను కోరారు. ఫేస్ వన్ లో ఉన్న వివిధ సమస్యలను చలపతిరావు గారికి వివరించారు లబ్ధిదారులు.

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి

## సమస్యను వివరించిన మల్లికార్జున్ యాదవ్, వారి టీం

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :





హైడ్రా కమిషనర్ రంగనాథ్, తన టీంతో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం శ్రీకృష్ణనగర్ (నూత నంగా జిహెచ్ ఎంసిలో కలిసిన డివిజన్) బి బ్లాక్‌లో ఉన్న స్థానిక సమస్యలను గురువారం జూబ్లీహిల్స్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ వర్కర్, స్థానిక వాసి, యూత్‌లో మంచి పట్టున మల్లికార్జున యాదవ్‌తో కలిసి స్వయంగా పరిశీలించారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఈమధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాలులో అసెంబ్లీలో పదేపదే చర్చించిన నాలాను తనిఖీ చేశారు. రంగనాథ్‌కి స్థానిక ముఖ్యసమస్యలు చూపించి, సమస్యల గురించి వివరించారు మల్లి కార్జున యాదవ్. ఈకార్యక్రమంలో మల్లికార్జున యాదవ్‌కి స్థానిక సమస్యలు తెలిసిన ఘంటా దినేష్ కుమార్ సహకారిగా ఉండి తనవంతు బాధ్యతను సమర్థవంతంగా పోషించారు. ఈసందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ ఒక నెలలోపు కిందిస్థాయి సిబ్బంది చేత, నాలా సమస్యను పరిష్క రింప చేస్తామని రంగనాథ్ హామీ ఇచ్చారు. మల్లికార్జున్ యాదవ్ టీం సభ్యులు, కాలనీ సభ్యులు శ్రీని వాస్ గౌడ్, కె.వి రాజారావు, మున్నా, సాయి కృష్ణ, వీర గోపాల్, సిద్దుతో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

